క్లుప్తంగా

విజయవంతం చేయండి

తరిగొప్పుల: హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఈనెల 8వ తేదీన ప్రధాని నరేంద్రమోదీ పాల్గొనే బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ మండల విస్తారక్ రామచంద్రం పిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యాన సోమవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పబ్బోజు రాంబ్రహ్మాచారి, కొన్నె రాజు, బెల్లం రమేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

జఫర్‌గఢ్: ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న ప్రధాని నరేంద్రమోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు మాదాసు వెంకటేష్ కోరారు. మండల కేంద్రంలోని రామాలయం వద్ద సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల అధ్యక్షుడు తాటి సురేష్‌గౌడ్, ఎండి వలిపాష, తిరుపతిగౌడ్, నాగేష్‌గౌడ్, ఇల్లందుల సారయ్య పాల్గొన్నారు.

పాలకుర్తి టౌన్: మోదీ వరంగల్ పర్యటనను పురస్కరించుకొని హనుమకొండ ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్స్ లో నిర్వహించే సేవా సుపరిపాలన బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య, లేగ రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.

నూతన సభ్యత్వం కలిగి ఉండాలి

చిల్పూరు: ముదిరాజ్ కులస్తులు సంఘం నూతన సభ్యత్వం పొందడంతోపాటు మహిళా సంఘాలను ఏర్పాటు చేసుకోవాలి.. అప్పుడే ప్రభుత్వ పథకాలకు అర్హత లభిస్తుందని ఉమ్మడి వరంగల్ జిల్లా మత్స్యకార్మిక సహకార సంఘం డైరెక్టర్ నీల రాజు అన్నారు. పల్లగుట్టలో సోమవారం పిట్టల రమేష్ అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణతో మత్స్య కార్మిక కుటుంబాలకు మేలు చేకూరుతుందన్నారు. యాదగిరి, శ్రీనివాస్, యాకరాజు, మహేందర్, మధు, నాగరాజు, అశోక్ పాల్గొన్నారు.

'పీఎంపై ఎమ్మెల్యే రాజయ్య వ్యాఖ్యలు సిగ్గుచేటు'

చిల్పూరు: ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాకే వరంగల్ పర్యటనకు రావాలంటూ ఎమ్మెల్యే రాజయ్య చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని బీజేపీ రాష్ట్ర నాయకుడు బొజ్జపల్లి సుభాష్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఈనెల 8న ప్రధాని వరంగల్ పర్యటన సందర్భంగా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు పెండ్యాల దిలీప్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు ప్రధాని వస్తుంటే క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు.

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి


నర్మెట: పూజలో పాల్గొన్న భక్తులు


స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లి సాయిబాబా దేవాలయంలో..

నర్మెట: మండల ప్రజలు గురుపౌర్ణమిని సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండలకేంద్రంతోపాటు ఆయాగ్రామాల్లోని సాయిబాబా, కృష్ణభగవాన్, వేణుగోపాలస్వామి ,శివాలయం, హనుమాన్ దేవాలయాల్లో ఉత్సవ మూర్తులతో పాటు వ్యాసభగవానుని చిత్రపటాలకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుంచనకోట పీఠాధిపతి దేశపతి లలితామతి శర్మ, లలిత, పార్నంది రాజేశ్వర శర్మ, సతీష్ శర్మ, ఆమెడవు లక్ష్మయ్య, బిజ్జ సత్యనారాయణ, మడికొండ ఉప్పలయ్య, మహేశ్వరం మురళి దంపతులు, గోపగోని జ్యోతి, దేవి, లక్ష్మి, నీలమ్మ, వెంకట లక్ష్మి పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్: గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాల్లోని సాయిబాబా దేవాలయాల్లో భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు చేపట్టారు. మండలంలోని శివునిపల్లిలో, మీదికొండ గ్రామాల్లో గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబా దేవాలయాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు విశేష పూజలు చేశారు.


నర్మెట: హనుమాన్ దేవాలయంలో..


రఘునాథపల్లి: శివాలయంలో..

శివాలయంలో యజ్ఞాలు

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని మహాదేవస్వామి ఆలయంలో గురుపౌర్ణమిని పురష్కరించుకొని సోమవారం అత్యంత భక్తి శ్రద్ధలతో యజ్ఞాలు నిర్వహించారు, ఆలయ చైర్మన్ కూరెళ్ల ఉపేందర్‌గుప్తా, రేణుక దంపతులు వేద పండితులు పిండిపోలు శ్రీనివాస్‌శర్మ మంత్రోచ్చారణాలతో శివుడికి, అంజనేయస్వామికి అభిషేకాలు నిర్వహించారు. రాష్ట్ర హనుమాన్ ప్రచారకులు శ్రీరాములు, చింతకింది కృష్ణమూర్తి–రాజేశ్వరి, యాదగిరి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేపై దుష్ప్రచారం సరికాదు

రఘునాథపల్లి: అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసే మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డిపై సీపీఎం, సీఐటీయూ నాయకులు అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కావటి యాదగిరి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో బాల్నె ఉదయ్ అధ్యక్షతన జరిగిన సీపీఐ, ఏఐటీయూసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. 2007లో సీపీఎంకు రాజీనామా చేసి కార్మిక వర్గం పక్షాన నిరంతరం కృషి చేస్తున్న రాజారెడ్డిపై ఆరోపణలు చేయడం దారుణమన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి గ్రూపు రాజకీయాల కారణంగా ఆ పార్టీని ఎందరో వీడారనేది గ్రహించాలని ప్రశ్నించారు. రాజారెడ్డిపై ఆరోపణలు మానుకోక పోతే కార్మికులే తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. నాయకులు మణికంటి సోమన్న, మల్లేశం, నర్సింగరావు, నాగేష్, ఎల్లయ్య, ముప్పిడి ఎల్లయ్య, ఉప్పలయ్య, జయమ్మ, శ్రీను, వెంకన్న, రవి, రాములు పాల్గొన్నారు.


రఘునాథపల్లి: మాట్లాడుతున్న యాదగిరి

సీహెచ్ రాజారెడ్డిని విమర్శించడం తగదు

లింగాలఘణపురం: ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు సీహెచ్ రాజారెడ్డిపై సీపీఎం, సీఐటీయూ నాయకులు నిరాధారణ ఆరోపణలు చేస్తూ విమర్శించడం తగదని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మాచర్ల కుమార్ అన్నారు. సోమవారం ఏఐటీయూసీ నాయకులు విలేకరులతో మాట్లాడుతూ జనగామ వ్యవసాయ మార్కెట్, పలు దుకాణాల హమాలీలు ఏఐటీయూసీ పక్షాన ఉన్నారని, కార్మికులకు మాయమాటలు చెప్పి, ప్రలోభాలకు గురి చేసి ఏఐటీయూసీలో చేర్పుకోవడంలేదని, సీపీఎం, సీఐటీయూ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ఇదంతా జనగామ ప్రజలు గమనిస్తున్నారని గుర్తు చేశారు. ఎల్లయ్య, అర్జున్, లక్ష్మణ్, వెంకన్న, రవి, కొంరయ్య, వాసు, యాదయ్య, అంజయ్య, సత్తయ్య పాల్గొన్నారు.

తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

జఫర్‌గఢ్: మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డిపై సీపీఎం, సీఐటీయూ నాయకులు చేస్తున్న తప్పుడు ఆరోపణలు మానుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జువారి రమేష్ అన్నారు. మండల కేంద్రంలో సీపీఐ ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎండి యాకుబ్ పాష అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రమేష్ పాల్గొని మాట్లాడారు. రడపాక సత్యం, రడపాక యాదగిరి, మంద బుచ్చయ్య, ప్రకాశ్, సమేల్ పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్య తీసుకోవాలి


వినతిపత్రం ఇస్తున్న జేఏసీ నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలో పుస్తకాలు, స్టేషనరీ, టైబెల్టులను అధిక ధరలకు విక్రయిస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జేఏసీ నాయకులు సోమవారం విద్యాశాఖ మండల నోడల్ అధికారి అజామోహినొద్దీన్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్, బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ లకావత్ చిరంజీవి మాట్లాడారు. ప్రైవేటు పాఠశాలల్లో ఇష్టారాజ్యంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, టై, బెల్టులు అధిక ధరలకు విక్రయిస్తున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ చింత జగదీష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కొలనుపాక శరత్‌కుమార్, మునగాల పవ్, భూక్య సురేష్, గాదె విజయ్, మాలోత్ రోహిత్ పాల్గొన్నారు.

హత్య కేసు సూత్రధారులను శిక్షించాలి

రఘునాథపల్లి: బచ్చన్నపేటలో రిటైర్డ్ ఎంపీడీఓ నల్ల రామకృష్ణయ్య హత్య కేసులో సూత్రధారులందరినీ కఠినంగా శిక్షించాలనే డిమాండ్‌తో సీపీఎం ఆధ్వర్యంలో రఘునాథపల్లి బస్టాండ్ వద్ద సోమవారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ మాట్లాడుతూ రామకృష్ణయ్య హత్యకు తెగబడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడంలో జాప్యం చేయడం తగదన్నారు. ప్రధాన నిందుతుడు భూ కబ్జాదారుడు గిరబోయిన అంజయ్య భార్య భాగ్యలక్ష్మిని జెడ్పీ వైస్ చైర్మన్ పదవి నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. రామకృష్ణయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉండాలని, దోషులను శిక్షించే వరకు ప్రజలను సమీకరించి సీపీఎం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పాదల నాగరాజు, వంగ సత్తిరెడ్డి, కడారి ఐలయ్య, కాసాని పుల్లయ్య, దాసు, సాంబరాజు, కాశయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

జీపీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

బచ్చన్నపేట: గ్రామ పంచాయతీ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సోమవారం మండల కేంద్రంలో ఎంపీడీఓ రఘురామకృష్ణకు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం జిల్లా జేఏసీ నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ జీపీ సిబ్బంది అందరిని పర్మనెంట్ చేయాలని, పీఆర్సీ ప్రకారం సిబ్బందికి నెలకు రూ. 19 వేల జీతం చెల్లించాలని అన్నారు.

ఎంపీఓకు జీపీ సిబ్బంది సమ్మె నోటీసు

కొడకండ్ల: గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల డిమాండ్‌లు, సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని లేనిపక్షంలో 6వ తేదీ నుంచి సమ్మె బాట పడుతామని గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెట్లోజు వెంకటేశ్వర్లు, సోమారపు వెంకన్న తెలిపారు. ఈ మేరకు సోమవారం ఎంపీఓ ఇందిరకు సమ్మె నోటీస్ అందజేశారు.

అన్నదానం

జనగామ రూరల్: భారతదేశ క్రైస్తవ దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని సెంటినరీ బాప్టిస్టు చర్చి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కె.జాన్ మాట్లాడుతూ క్రీస్తు శకం 525 సంవత్సరంలో భారత దేశానికి వచ్చి దేవుని మహిమలు తెలియజేశారన్నారు. శ్రీను, నందకిశోర్,స్టాలిన్, రేణుక, రాజు, మోహన్ పాల్గొన్నారు.

పనుల పరిశీలన



తరిగొప్పుల: మండలకేంద్రంలో ఏర్పాటు చేయనున్న డీసీసీబీ బ్యాంక్ నిర్మాణ పనులను డీసీసీబీ జిల్లా ముఖ్యకార్యనిర్వహణ అధికారి చిన్నారావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యతాలోపం లేకుండా త్వరగా పూర్తిచేయాలని సీఈఓ వెంకటయ్యకు సూచించారు. ఖాతాదారులకు ఇబ్బందికలుగకుండా అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు. ఫీల్డ్ ఆఫీసర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాగుల పంపిణీ

జఫర్‌గఢ్: క్రెడాయ్ వరంగల్ వారి ఆర్థిక సహకారంతో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.52 వేల విలువ చేసే టైబెల్టులు, బ్యాగులు సోమవారం పంపిణీ చేశారు. నోడల్ ఆఫీసర్ ఎండి పర్వేజ్, హెచ్ఎం గణేష్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్, వేణుగోపాల్ ఉన్నారు.

ఆర్థికసాయం

రఘునాథపల్లి: కంచనపల్లికి చెందిన చిలువేరు మల్లేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇందిర కుమారుడు ఇమ్మానియేల్ సోమవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేసి ఆర్థికసాయం అందజేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

చిల్పూరు: ఆపదలో ఉన్న కుటుంబానికి వెలుగు సీఎం రిలీఫ్‌ఫండ్ అని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. మండలంలోని శ్రీపతిపల్లికి చెందిన నక్క వెంకటమ్మ అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరింది. విషయాన్ని నియోజకవర్గం సోషల్ మీడియా ఇన్‌చార్జ్ రంగు రమేష్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ నుంచి రూ. 41,500 మంజూరు చేయించిసోమవారం బాధితురాలి కుమారుడు కర్ణాకర్‌కు చెక్కును అందజేశారు.

సత్యనారాయణ స్వామి వ్రతం

దేవరుప్పుల: మండలంలోని పెద్దమడూరులో శ్రీ నాగేశం మహదేవ ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ, సర్పంచ్ సృజనాపెద్దారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని సీహెచ్‌సీలో అందించే ఆరోగ్యశ్రీ సేవలను చుట్టు పక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి సిద్ధార్థరెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఆరోగ్యశ్రీ జిల్లా టీం లీడర్ భాస్కర్‌తో కలిసి మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో పేదలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నామని, పైసా ఖర్చు లేకుండా అన్ని రకాల పరీక్షలను నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని నాలుగు ప్రైవేట్, ఆరు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఈ సేవలను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట ఆరోగ్య మిత్ర లక్ష్మారెడ్డి, ఫార్మాసిస్ట్ బొడ్డు శ్రీనివాస్ , వైద్య సిబ్బందితోపాటు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిద్ధార్థరెడ్డి

పేద విద్యార్థికి చేయూత

పాలకుర్తి టౌన్: ప్రతిభకు పేదరికం అడ్డుకాదని నిరూపించిన చెరిపల్లి శృతికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేయూత అందించారు. పాలకుర్తి మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన చెరిపల్లి శృతి మెడిసిన్‌కు అర్హత సాధించింది. ఈ ఏడాది నీట్ రాసి 454 మార్కులు సాధించి జాతీయ స్థాయిలో ఎస్సీ కేటగిరిలో 9,292 ర్యాంకుతో సత్తా చాటింది. నాలుగేళ్ల పాటు ఎంబీబీఎస్ పూర్తి చేసేందుకు లక్షలు వెచ్చించాల్సి ఉంది. తల్లిదండ్రులు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. విషయం తెలుసుకున్న మంత్రి దయాకర్ రావు హైదరాబాద్‌లోని తన నివాసంలో సోమవారం ఆర్థిక సాయాన్ని అందజేసి ప్రోత్సహించారు.



బాసర ట్రిపుల్ ఐటీకి విద్యార్థుల ఎంపిక

జనగామ రూరల్: మండలంలోని పెంబర్తి ఉన్నత పాఠశాలకు చెందిన బీర్రు అజయ్‌కుమార్, పట్టణంలోని ధర్మకంచ ఉన్నత పాఠశాలకు చెందిన చరణ్ బాసర ఐఐఐటీకి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అర్జున్‌కుమార్ స్వర్గం ప్రకాశం వారికి అభినందనలు తెలిపారు.


చరణ్


అజయ్‌కుమార్


చిత్రజ

దేవరుప్పుల నుంచి చిత్రజ..

దేవరుప్పుల: మండల కేంద్రంలోని హైస్కూల్‌కు చెందిన కొంత చిత్రజ ట్రిపుల్ ఐటీ బాసరకు ఎంపికైనట్టు హెచ్ఎం సిహెచ్ ఉపేందర్ తెలిపారు. బాసరకు ఎంపిక కావడంతో సర్పంచ్ రమాదేవి, ఎంపీటీసీ రేణుక కిష్టయ్య, ఎస్ఎంసీ చైర్మన్ నాతి శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

పాడి రైతుల సమస్యలు పరిష్కరించాలి

జనగామ రూరల్: పాడి రైతుల సమస్యలు పరిష్కరించాలని విజయ డెయిరీ పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ సాదం రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని డీడీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం మేనేజర్ హరికృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయం తర్వాత రైతులకు ఎక్కువ ఆదాయం పాడి ఉత్పత్తులపై వస్తుందని, జిల్లాలో ఐదువేలకు పై గా పాడి రైతులు ఉన్నారని చెప్పారు. అనేక ఇబ్బందులు పడుతూ పాడిని అభివృద్ధి చేస్తుంటే.. ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. రూ.4 ఇన్సెంటివ్‌తో పాటు పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తిర్మల్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకటయ్య, బాబు, ఆంజనేయులు, రమేష్, రవీందర్ ఉన్నారు.

అభివృద్ధి నిరంతర ప్రక్రియ

స్టేషన్‌ఘన్‌పూర్: అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఘన్‌పూర్ సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఆరో వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన సోమవారం ప్రారంభించి మాట్లాడారు. ఎంపీటీసీ గన్ను నర్సింహులు, వార్డు సభ్యులు కొలిపాక వేణు, నరేందర్, మధు, ఈఓ సత్యనారాయణ, కాలనీవాసులు పొన్నం నాగరాజు పాల్గొన్నారు. కాగా, విశ్వనాథపురంలో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను సర్పంచ్ మల్లేశం ప్రారంభించారు.

భవన నిర్మాణ కార్మికులకు వైద్యపరీక్షలు

రఘునాథపల్లి: మండలంలోని ఖిలాషాపూర్ గ్రామ పంచాయతీలో భవన నిర్మాణ రంగాల కార్మికులకు సోమవారం ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు. డాక్టర్ సుమన్ ఆధ్వర్యంలో వైద్య బృందం లేబర్ కార్డు కలిగిన భవన నిర్మాణ రంగాల కార్మికులకు అవసరమగు పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాసమల్ల కొమురయ్య వైద్య పరీక్షలు పరిశీలించి మాట్లాడారు.

నేడు బచ్చన్నపేటలో విద్యుత్ సరఫరా నిలిపివేత

బచ్చన్నపేట: మండల కేంద్రంలో నేడు (మంగళవారం) ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రాజు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ బచ్చన్నపేట సబ్‌స్టేషన్‌లో 11 కేవీ మెయింటనెన్స్, ట్రీ కటింగ్ ఉండడంతో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు చెప్పారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

మహిళల అభ్యున్నతికి కృషి

దేవరుప్పుల: తెలంగాణ ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం ప్రత్యేక కృషి చేస్తుందని సర్పంచ్ ఈదునూరి రమాదేవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సెర్ప్, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడో విడత ఉచిత కుట్టుశిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి సామగ్రి అందజేశారు.